ఎన్‌ఎంఎంఎస్ దరఖాస్తు గడువు పొడిగింపు

కడప ఎడ్యుకేషన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ ప్రతిభ ఉపకార వేతన పరీక్ష (ఎన్‌ఎంఎంఎస్) 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి దరఖాస్తు గడువును పొడిగించినట్లు డీఈవో డాక్టర్ ఎస్.సుభాషిణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు గడువు ఈ నెల 6 వరకు ఉండగా, పరీక్షను ఈ నెల 29న నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షల లోపు ఉండాలి. ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50 చొప్పున ఆన్‌లైన్‌లో ఎస్‌బీఐ కలెక్ట్ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించాలి. పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థుల్లో కనీసం 15శాతం మందిని ఈ పరీక్షకు నామినేట్ చేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. అర్హులైన విద్యార్థుల నామినల్ రోల్స్, ధ్రువపత్రాల నకళ్లను నవంబరు 7, 2026 లోపు డీఈవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు..

కడప ఎడ్యుకేషన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక విద్యా సంస్థ (ఓపెన్ స్కూల్ సొసైటీ) ఆధ్వర్యంలో నిర్వహించే పది, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాల గడువును పొడిగించినట్లు డీఈవో డాక్టర్ ఎస్.సుభాషిణ్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా తుది గడువును ఈ నెల 15 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. అలాగే రూ.200 ఆలస్య రుసుంతో 16 నుంచి 30 తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. 10వ తరగతికి 14 సంవత్సరాలు నిండి, చదవడం, రాయడం వచ్చి ఉండాలి. ఇంటర్‌కు 15 సంవత్సరాలు నిండి పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. పాఠశాలలకు వెళ్లి చదువుకునే అవకాశం లేనివారు, వివిధ కారణాల వల్ల మధ్యలో చదువు ఆపేసిన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఓబుళాపురం చెరువు పరిశీలన



చెరువులోని ఆక్రమణలను పరిశీలిస్తున్న రెవెన్యూ, సర్వే అధికారులు

కాశినాయన, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓబుళాపురం పెద్ద చెరువును సోమవారం రెవెన్యూ, సర్వే అధికారులు పరిశీలించారు. సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'సీటి మనరులపై ఇంత నిర్లక్ష్యం..!' అనే శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన రెవెన్యూ అధికారులు ఆర్‌ఐ అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సుబ్బరాయుడు, సర్వేయర్ నారాయణ, ఇతర సిబ్బంది కలిసి చెరువును పరిశీలించారు. ఆక్రమణదారులు ఎవరు ? ఎంత మేర ఆక్రమించారు. అన్న అంశాలను ఫీల్డ్ మ్యాప్‌ల ఆధారంగా పరిశీలించారు. అన్ని వివరాలను నమగ్రంగా పరిశీలించి ఉన్నతాధికారులకు రిపోర్టు పంపుతామని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.

ప్రపంచ స్థాయిలో రికార్డు

● మూడేళ్ల చిన్నారి అద్భుత ప్రతిభ



ధ్రువపత్రంతో చిన్నారి అర్షిత్ రాఘవరెడ్డి

వీర పునాయునిపల్లె, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన వీర పునాయునిపల్లె గ్రామానికి చెందిన మూడేళ్ల వయస్సులోనే సోమ అర్షిత్ రాఘవరెడ్డి (3) మూడేళ్ల చిన్న వయస్సులో 100 మీటర్ల పరుగును 28, 24 సెకన్లలోనే అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ ప్రపంచ రికార్డులో అంతర్జాతీయ స్థాయిలో మనతను సాధించారు. ఈ చిన్నారి కేవలం మూడు సంవత్సరాల 5 నెలల 15 రోజుల వయస్సులోనే 100 మీటర్ల పరుగును 28, 24 సెకన్లలో పూర్తి చేసి అంతర్జాతీయ రికార్డును సొంతం చేసుకున్నారు. 2026 ఆగస్టు 28న కడప జిల్లాలో ఈ మనతను సాధించినట్లు ఇంట రేషనల్ బుక్ ఆఫ్ రికార్డు ధ్రువీకరణ పత్రాన్ని ఈ చిన్నారికి అందించారు. ప్రీస్కూల్ వయస్సు గల చిన్నారులో అత్యంత వేగంగా 100 మీటర్ల పరుగు పూర్తి చేసిన బాలుడిగా అర్షిత్ గుర్తింపు పొందారు.

రాణాలో తప్పిన ప్రమాదం

దువ్వూరు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): దువ్వూరు పోలీసుస్టేషన్‌లో ప్రమాదం తప్పింది. సైడన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కూర్చొని విధులు నిర్వహించే గదిలో స్టెబ్‌మాల్ విరిగిపడింది. ఈ సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. చాలా ఏళ్ల కిందట నిర్మించిన స్టేషన్ భవనంలో మునుపు శాబ్ చెక్కులు ఊడి కిందపడిన సంఘటనలు ఉన్నాయి. స్థానిక ఎస్సై విధుల నిమిత్తం బయట తిరుగుతున్న సమయంలో ఈ సంఘటన జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పురాతన భవనం ఆయినకీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

20 మండలాల్లో వర్షపాతం నమోదు

కడప కలెక్టరేట్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆదివారం జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో పల్లలు కురిశాయి. జిల్లా వ్యాప్తంగా 68.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో 15 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగావేంపల్లెలో 11.4 మిల్లీ మీటర్ల వర్షపాతం, గోవిందరంలో 4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. మిగతా 17 మండలాల్లో ఒక మోస్తారు వర్షాలు కురిశాయి

నెత్తురోడుతున్న జాతీయ రహదారి

● ముద్దనూరు - తాడిపత్రి రోడ్డుపై ఆగని మృత్యుఘోష







రెండు రోజుల వ్యవధిలో మృతిచెందిన మహిళలు (ఫైల్)

కొండాపురం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): నిన్నటి మొన్నటి వరకు సాధారణ రోడ్డుగా ఉన్న ముద్దనూరు-తాడిపత్రి రహదారిని (ఎన్‌హెచ్-67) గా మార్చడంతో ప్రయాణం సులువవుతుందని భావించిన వాహనదారులకు నిరాశే ఎదురవుతోంది. అభివృద్ధి ఏమో గానీ, ఈ రహదారి ఇప్పుడు రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రోడ్డు ప్రమాదాల తగ్గాలి వాహనాల వేగం పెరిగినా, దానికి తగ్గ రక్షణ చర్యలు కరువవడంతో ఈ హైవే నెత్తురోడు తోంది.

ప్రమాదాల రహదారి

ఈ రహదారి జాతీయ రహదారిగా మారినప్పటి నుంచి ప్రమాదాల తీవ్రత పీపరీతంగా పెరిగింది. గణాంకాల ప్రకారం ఇక్కడ నెలకు నగటున ఒకరు లేదా ఇద్దరు ప్రాణాలు కోల్పోతున్నారు. గత రెండు రోజుల కిందట ఇద్దరు మహిళలు ఈ రోడ్డుపై దుర్మరణం పాలుకావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నిత్యం ఏదో ఒకచోట చిన్న, పెద్ద ప్రమాదాలు జరుగుతూనే ఉండ టంతో స్థానికులు, వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వణికిపోతు న్నారు.

మలుపులు, క్రాసింగ్‌ల వద్దే..

ఈ రహదారిపై ఉన్న ప్రధాన జంక్షన్లు (క్రాసింగ్‌లు) ప్రమాదకరమైన మలు పుల వద్దే ఎక్కువశాతం ప్రమాదాలు జోట చేసుకుంటున్నాయి. మలుపుల వద్ద హఠా త్తుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం ప్రయాణికులకు శాపంగా మారింది. జాతీయ రహదారిగా ప్రకటిం చిన అధికారులు, ఆ తర్వాత తీసుకోవా ల్సిన భద్రతా ప్రమాణాలను గాలికొదిలి వేశారనే విమర్శలు బలంగా వినిపిస్తు న్నాయి. హైవేపై వేగాన్ని నియంత్రిం చేలా చర్యలు లేవు. అలాగే ఆత్యవసర సమయాల్లో స్పందించడానికి లేదా ట్రాఫిక్ నిబంధనను పర్యవేక్షించడానికి హైవే పెట్రోలింగ్ వ్యవస్థ కూడా సరిగా లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆమాయకుల ప్రాణాలు గాల్లో కలుస్తు న్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై నిబంధనలు ఉల్లంఘించే వారిని పట్టుకునేందుకు ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించేయుకు ప్రత్యేక హైవే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రమాదాల నివారణకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈ రహదారిపై నగటున నెలకు రెండు మూడు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. క్రాసింగ్‌ల వద్ద ఎక్కువ ప్రమాదాలు జరుగుతు న్నందున, క్రాసింగ్‌ల వద్ద స్పీడు బ్రేకర్లు వేయాలి. తగిన సూచికబోర్డులు వేయాలి.

- మనోహర్‌బాబు, సీపీఐ మండల కార్యదర్శి, కొండాపురం



కొండాపురం గండ్లూరు మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు లేని దృశ్యం

ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం





స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, కారు, (ఇన్‌సెట్‌లో) పోలీసు అదుపులో ఉన్న లతీఫ్‌బాషా

చాపాడు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జాతీయ రహదారిపై నాగలపల్లె బస్టాపు వద్ద సోమవారం ఉదయం గంట్ల లతీఫ్‌బాషా అనే వ్యక్తి ఏపీ32బీ6666 అనే నంబరుగల కారులో ఆక్రమంగా తరలిస్తున్న ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఎసీఐ చిన్న పెద్దయ్య తెలిపారు. లతీఫ్‌బాషా ప్రొద్దుటూరు పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీకి చెందినవాడు. లతీఫ్‌బాషాను అదుపులోకి తీసుకుని తిరుపతిలోని ఆంధ్ర కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. ఇంకా కొంతమంది పరారీలో ఉన్నారన్నారు. కారును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎర్రచందనం దుంగల విలువ సుమారు రూ.180 లక్షలు ఉంటాయన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

మురసు తుఫాన్‌పై అలర్ట్‌గా ఉండాలి

● తహసీల్దార్లకు ఆర్డీవో మురళి ఆదేశాలు



మాట్లాడుతున్న ఆర్డీవో మురళి

కడప కలెక్టరేట్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మురసు తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ, ఉన్నతాధికారులు హెచ్చరికల మేరకు కడప రెవెన్యూ డివిజన్ పరిధిలోని తుహశీల్దార్లు ముందస్తు చర్యలతో అప్రమత్తంగా ఉండాలని కడప ఆర్డీవో మురళి ఆదేశించారు. సోమవారం కడప ఆర్డీవో కార్యాలయంలో తుఫాను ప్రభావంపై అప్రమత్తం చేస్తూ రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రాణ, ఆస్తి నష్టాలు నివారించేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు. చెరువులు, కుంటలు, గట్లను నిరంతరం పర్యవేక్షించాలని, గండ్లు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు, బలహీనమైన భవనాలు, పాత ఇళ్ల వద్ద ప్రజలు ఉండకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో జేసీబీలు, పడవలు, తాగునీరు, ఆహారం, మందులు అందుబాటులో ఉండాలన్నారు. తహసీల్దార్లు తమ కేంద్రాలను వీడరాదన్నారు. 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాల పరిస్థితులను, వరద వల్ల సంభవించిన నష్టాలను సేకరించేందుకు కడప ఆర్డీవో కార్యాలయంలో 24 గంటల పాటు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల వల్ల రహదారులు, రోడ్లు దెబ్బతినడం, చెరువులకు గండ్లు పడడం ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తిన పుడు ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరు 08562-295990కు సమాచారం అందించాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులకు సమాచారం అందించాలని ఆర్డీవో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రతాప్

పులివెందుల, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): తొండూరు గ్రామానికి చెందిన ఎరలబల్లె ప్రతాప్ (30) సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందా. పోలీసుల కథనం మేరకు.. తొండూరు గ్రామానికి చెందిన ఎరలబల్లె ప్రతాప్ తుమ్మలపల్లె వద్ద ఉన్న యూసీఐఎల్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. సోమవారం వీఎన్ పల్లె మండలం, అడవిదేవీపల్లె గ్రామంలో జాతర ఉండడంతో అక్కడకు వెళ్లి బైకుపై తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. పాలూరు గ్రామ సమీపంలో ఎరలబల్లె ప్రతాప్ మృతిచెంది రోడ్డుపక్కన పడిపోయాడు. అటుగా వెళ్తున్న వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి తొండూరు గ్రామానికి చెందిన గుర్రప్ప కుమారుడు ప్రతాప్ అని తెలిసింది. వెంటనే బంధువులు, కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకున్నారు. ప్రతాప్ భార్య సుహానిని నాలుగు నెలల గర్భిణి. ప్రతాప్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగతున్నారు. కేసు నమోదు చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు.

ట్రాఫికర్‌తో ప్రయాణికుల ఇబ్బందులు

● రోడ్డులో అడ్డదిడ్డంగా ఆటోలు

● పట్టించుకోని అధికారులు


ఒంటిమిట్ట, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఒంటిమిట్ట బస్టాండులో ట్రాఫిక్ సమస్య అధికమైంది. రోడ్డుకు అడ్డదిడ్డంగా ఆటోలు, మ్యాటర్లను వాహనదారులు నిలిపివేస్తున్నారు. దీంతో బస్సు కోసం వేచి ఉన్న ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బస్సు వచ్చే సమయంలో ఆటోలు అడ్డదిడ్డంగా నిలిపి ఉండడంతో బస్సు ఎక్కలేకపోతున్నామని ప్రయాణికులు వాపోతున్నామన్నారు. మరికొందరు ప్రయాణికులు బస్సు లు నిలవకపోవడంతో ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఒంటిమిట్టలో ప్రసిద్ధి గాంచిన కోదండరామాలయం ఉండడంతో ప్రతినిత్యం వేలాది మంది భక్తులు ఒంటిమిట్టకు వచ్చిపోతున్నారు. ఇక్కడ రైలు సౌకర్యం లేకపోవడంతో ప్రధానంగా రామ భక్తులు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. బస్టాండులో ట్రాఫిక్ సమస్య కారణంగా బస్సు ఎక్కాలన్న బస్సు దిగాలన్న రామభక్తులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు రోడ్డు ఇరువైపుల దుకాణదారులు ఫుటోపాత్‌లను కూడా ఆక్రమించేసి దుకాణాలు ఏర్పాటు చేశారు. అసలే ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న ట్రాఫిక్ సమస్య కారణంగా మరికొంత ఇబ్బంది ప్రయాణికులకు తప్పడం లేదు. ట్రాఫిక్ నియంత్రణ అధికారులు దొరవ చూపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినిత్యం వేలాదిమంది బస్సులో ఒంటిమిట్టకు వెచ్చేస్తున్నారని, కనీసం బస్టాండులో ట్రాఫిక్ నియంత్రణకు ఒక్క అధికారి కూడా ఉండడం లేదని వలువురు భక్తులు వాపోతున్నారు. బస్టాండులో ప్రయాణికులు రామాలయం వెనుకవైపున బస్సులకోసం వేచి ఉంటున్నారు. బస్సులు రద్దీ కారణంగా ఈ ప్రదేశంలో బస్సులను నిలపకుండా వెళ్లిపోతున్నారు. ఇప్పట్టికైనా అధికారులు స్పందించి బస్టాండులో ట్రాఫిక్ నియంత్రణ కొరకు సంబంధిత అధికారులను నియమించాలని ప్రయాణికులు కోరుతున్నారు.





బస్టాండులో అడ్డంగా ఉంచిన ఆటోలు, బస్సులు ఆగే ప్రదేశంలో నిలిపిన కార్లు



బంగారం కొనబడును

మీ బంగారు, వెండి, డైమండ్ జ్యూవెల్స్, పైతన్స్‌లో ఉపయోగించని మీ పాత డబ్బులో పెట్టింది కొనబడును.స్పాట్ క్యాష్,షిప్పింగ్ లేదుబడును. గోల్డ్ లోన్ క్లోజ్ కంపెనీ సంప్ర:7882114647. AJA- 295154

CHANGE OF SURNAME

I, POCHMREDDY ARPANA (OLD NAME) W/O KATIKA REDDY NAVANEETH REDDY, Resident of D.No. 77/173-1, SBI Colony, Mariyapuram, Kadapa, YSR Dist. Andhra Pradesh, India -516001, do hereby change my name to POCHAMREDDY ARPANA (NEW NAME). Hence forth then now I may be called as POCHAMREDDY ARPANA AJC-000

యూనిట్ కార్యాలయం

9985411183
9985411193

ఆంధ్రజ్యోతిలో ప్రకటనలకోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రైన్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 3వ అంతస్తు, కెఫెసి మేడపీడ, సూర్యప్రకాష్ స్క్వేర్, గరుడనాక్ నగర్ రోడ్డు, ఎన్.ఈ.ఆర్.బిట్టు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. క్రాంత్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మక కొరకు అమ్మక ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)ను రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటర్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) నారికి ఋణగ్రహీత: మెస్సర్స్ క్రీస్ట్ ఫ్యాబ్రికేటర్స్ మ్యానుఫ్యాక్చరర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి లొగిత్తి మేరీ ప్రియాంక, భర్త : బి. జగదీర్ కుమార్, డి.నెం.43/94, ప్రథమ్ నగర్, కడప, ఆఫీస్ రిజనాడా: డి.నెం.8/265, ఇ-6, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కడప - 516001. పేరిందారు : శ్రీ లొగిత్తి జగదీర్ కుమార్, తండ్రి : బి. జగంనరెడ్డి, డి.నెం.43/94, ప్రథమ్ నగర్, కడప, కడప జిల్లా, పిన్ కోడ్ 516001 వారికి, తేదీ: 03-02-2024 ప్రకారం తేదీ: 31-01-2024 నాటికి చెల్లించవలసిన బాకాయి మొత్తము రూ. 83,34,969/- (అక్షరాల ఎనభై మూడు లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేదీ.01.02.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే లాభదాయక స్వాధీనత వరుదుకోబడిన బ్యాంక్ తనఖాలో వున్న దిగువ వివరించిన స్థిరాస్తి "వున్నది ఎలా ఉన్నది అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "కోర్టోళ్ళ కలెక్టర్ వద్దలేదు" తేదీ:25-11-2026 విక్రయించబడునని యూనియన్ ప్రజాపోకమునకు మరియు ప్రత్యేకంగా ముఖ్యగ్రహీతకు ఇందుమూలముగా సూచించబడుతుంది.

షెడ్యూల్ ఆస్తి వివరములు :
కడప, చిన్న చౌక్, చలమరెడ్డిపల్లి, సర్వే నెం.383/2, ప్లాట్ నెం.68 లోని 242 చ.గజాలు మిగిస్తూ గల నివాస ఖాళీ స్థలం రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ దాకుమెంట్ నెం.5647/2012, తేది.23.07.2012 & ఎమ్ఓడి దాకుమెంట్ నెం. 4515/2020, తేది.31.08.2020 ప్రకారం శ్రీమతి లొగిత్తి మేరీ ప్రియాంక గారి పేరున కలదు. **ఆస్తికి చుట్టుపు: ఉత్తరం :** రామచంద్ర రెడ్డి గారి ప్లాట్ నెం.69 లోని స్థలం, **దక్షిణం:** రాజా సాహెబ్ గారి ప్లాట్ నెం.67 లోని స్థలం, **తూర్పు :** రోడ్డు, **పడమర :** రామచంద్ర రెడ్డి గారి ప్లాట్ నెం.70 లోని స్థలం.

రిజర్వు ధర : రూ. 28,00,000/- ధరావత్తు : రూ.2,80,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేదీ : 25-11-2026, సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిమిషాల అవధిపెంపు పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : తేదీ:03-11-2026 నుండి 24-11-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి యొక్క ఫోటోలు మరియు వీడియోల కొరకు "www.baanknet.com" వెబ్‌సైట్‌ను సందర్శించండి, ఆస్తి ఐడి : SBIN64267DREAMS తో వెతకవచ్చును. Latitude & Longitude: 14°28'00.8"N 78°51'47.4"E

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవిపరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింకును చిపరి చేయండి. రిజిస్టేషన్, ఇయిండ్, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & లేదా ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com/ ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్టేషన్ చేసుకొనుటకు పర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు చెల్లింపు మరియు చట్టపరమైన/నాన్ స్టేటరీ బాధ్యులు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు చెల్లింపు వారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇఎమ్‌డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇఎమ్‌డి మొత్తం PSB Alliance బ్యాంక్ ఆకౌంటులో జమ అయిన సమాచారం వెబ్‌సైటులో పొందువరించిన తరువాత మాత్రమే బిడ్డర యొక్క "వాలిలో" చూపించడమబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలలో జమ అవుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు బిడర్ నియమావళిలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇఎమ్‌డి మొత్తం నిర్ణీత సమయానికి తగినంత జమ చేసుకోవలసిందిగా సూచించడమైనది.

తేదీ: 30-10-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా